17వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
# అమరావతి
ఆదివారం 17 డిసెంబర్ 2023 పేజీలు 8

## త్వరలో ఇంటింటికి కుళాయిలు 5



### ధాన్యం కొనుగోలులో..
# కిరికిరి..!



- 18 శాతం తేమ దాటితే బస్తాకు కేజీ వంతు తగ్గింపు
- ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్
- తడిసిన ధాన్యం కొనుగోలు ఎలా?
- వాలిన వరి పంటలో మొలక వస్తున్న ధాన్యం

మిగ్‌జాం రైతుల ఆశలను మింగేసింది. చేతికి అందుతుం దనుకున్న పంటను నిండా ముంచేసింది. కోతకొచ్చిన వరి నేల వాలింది. రోజుల తరబడి తడిసి మొలకలొస్తోంది. రంగు మారిన ధాన్యం మిల్లులో ఆడిస్తే నూక ఎక్కువగా వచ్చే పరిస్థితీ నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు మిల్లర్లు, వ్యాపారులు ధాన్యం కొనుగోలులో సవాలక్ష నిబంధనలు విధిస్తున్నట్టు తెలిసింది. ధాన్యములో 18 శాతం తేమ దాటితే..కేజీ చొప్పున నష్టపోవాల్సిందే.. ఇది మిల్లర్లు పెట్టిన నిబంధనగా రైతులు చెబుతున్నారు. అసలే తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోతే ప్రైవేటు వ్యాపారులు విధిస్తున్న నిబంధనలు తమ ఊరి తాళ్లుగా మారుతు న్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో రైతులు వ్యాపారులు చెప్పిన రేటుకి ధాన్యాన్ని విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పటికీ మాగాని వరి పొలాల్లో మీరు బయటకు పోలేదు. పంట మొత్తం నేల వాలి రైతులు పూర్తిగా నష్టపోయారు. పడిపోయిన పంటను పైకి లేపి తలలు కట్టే పరిస్థితి కూడా లేకుండా పోయింది.

(గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో)

ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వారే ..
## నిజమైన నాయకుడు



- నాయకుడు ఎప్పుడు నిబద్ధతతో పని చేయాలి
- శక్తి వంచన లేకుండా శాయశక్తులా కృషి చేస్తున్నా
- ఎంపీ వల్లభనేని బాలశౌరి
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాటను, హామీని నిలబెట్టుకునే వారే నిజమైన నాయకుడని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. తాను కూడా ఏదైనా మాట ఇచ్చిన, హామీ ఇచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చిన వాటిని నెరవేర్చడమే ప్రధాన లక్ష్యమని మిగతా 2లో



పారదర్శకమైన ఓటరు జాబితా
## రూపొందిస్తాం
జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి
వివరాలు 3లో

# విద్య ద్వారానే అభివృద్ధి

- తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించండి
- సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి గిరిజన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోండి..
- గిరిజనుల సంక్షేమం అభివృద్ధికి కమిషన్ అండ
- ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో/ఎ కొండూరు, మేజర్ న్యూస్ :** గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్య ద్వారానే సమాజంలో మార్పు, గౌరవం వస్తాయని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ 3

# ధాన్యం కొనుగోలులో కిరికిరి..!



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మిగ్‌జాం రైతుల ఆశలను మింగేసింది. చేతికి అందుతుం దనుకున్న పంటను నిండా ముంచేసింది. కోతకొచ్చిన వరి నేల వాలింది. రోజుల తరబడి తడిసి మొలకలొస్తోంది. రంగు మారిన ధాన్యం మిల్లులో ఆడిస్తే నూక ఎక్కువగా వచ్చే పరిస్థితీ నెలకొంది. విపత్తు సమయంలో సర్కార్ ఆదుకోవాల్సిన పరిస్థితి ఉంది. చేసిన సర్కారు.. మిల్లర్ల మజాకా! అనే పరిస్థితి నెలకొంది.

పంట నష్టపోయి.. పీకల్లోతు కష్టాల్లో ఉన్న రైతు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని ఆశగా ఎదురుచూస్తుంటే.. విపత్తు వచ్చిన ప్రతిసారీ సేకరణ విషయంలో మిల్లర్లు కొర్రీలు వేస్తున్నారు. ఈసారి 18 శాతం కన్నా తక్కువ ఉన్న ధాన్యాన్ని మాత్రమే సీఎంఆర్‌కు తీసుకుంటామని పట్టుబట్టారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్, రాష్ట్ర రైస్‌మిల్లర్ల సంఘ నేతలు ధాన్యం కొనుగోలుపై సరిగా స్పందించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మితిమీరిన రాజకీయ జోక్యంతో మిల్లర్ల మాటే చెల్లుబాటవుతోంది. ‘తుపాను, వరదలకు ధాన్యం తడిసిపోయి.. రంగు మారుతోంది.. వీటిని సీఎంఆర్ కింద స్వీకరించేది లేదు.. మేం చాలా నష్టపోతాం.. మాకేంటి లాభం’..? అనే వాదన వారి నుంచి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.. దీంతో రైతులు నష్టపోయేలా మిల్లర్లకు అధికారులు వెసులుబాటు కల్పించడం సాధారణమైంది. గుంటూరు జిల్లాలో మరో 15 రోజుల తర్వాత ధాన్యం పూర్తిగా మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. రైతులు ధాన్యాన్ని మార్కెట్ కి ఇచ్చే నాటికి తడిసి, రంగు మారి, మిల్లింగ్ చేస్తే నూకలా మారుతుందని చెబుతున్నారు. ఇప్పటికే కొంతమంది మిల్లర్లు 18 శాతం తేమ దాటిన తర్వాత ప్రతి ఒక శాతానికి.. కేజీ చొప్పున తీసుకోవాలని నిర్ణయించారు. ఈ పరిస్థితి రైతులకు మింగుడు పడటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోస్తా జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. భారీ వర్షాలకు పంట తడిసిపోవడంతో అనేకచోట్ల ధాన్యంలో తేమ శాతం 23 నుంచి 25 వరకు పెరిగింది. ఇప్పటికిప్పుడు పంట అమ్మాలంటే కేజీ చొప్పున భారీగా నిల్వలు రైతులు వదులుకోవాలి. ప్రస్తుతం మబ్బులతో కూడిన వాతావరణమే దర్శనమిస్తుండంతో తేమ శాతం ఎప్పుడు తగ్గుతుందో.. పంటలు ఎప్పుడు కోసుకోవాలో తెలియక రైతులు యంత్రా ద్వారా కోసిన వరి పంట ధాన్యంలో తేమ ఎప్పుడు తగ్గుతుంది, ఎలా అమ్ముకోవాలి అనే మీమాంసలో రైతులు ఉన్నారు మరో 10 రోజుల్లో వరి పంట కోతలు కోస్తే పంట ఎప్పుడు అమ్ముడవుతుం దోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. గుంటూరు జిల్లా వ్యాప్తంగా కృష్ణ డెల్టాలో ఆరబెట్టే యంత్రాలు అక్కడక్కడ మాత్రమే ఉన్నాయి అరకొరగా యంత్రాలు ఉన్నా ఉండడం..కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలూ ఇబ్బందిగా మారాయని రైతులు చెబుతున్నారు..

ఇదిలా ఉండగా ఐకే బిలలో ధాన్యం సక్రమంగా కొనుగోలు చేయకపోతే ఎక్కడికక్కడ ధాన్యాన్ని మిల్లులకు తరలించి అమ్ముకునే మార్గం తప్ప రెండో మార్గం లేదని రైతులు చెబుతున్నారు. నిబంధనలు పెట్టకుండా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయిస్తే కొంతలో కొంత రైతులు ఈ ఉపద్రవం నుంచి బయటపడే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం వేరే రకంగా కొనుగోలు చేసి ధాన్యాన్ని బయటకు పంపాలంటే సరైన పద్ధతిలో రవాణా వాహనాలను కూడా సమకూర్చడం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఆర్‌బీకే స్థాయిలో రైతులే వాహనాలను సమకూర్చుకొని మిల్లుకు ధాన్యం పంపితే.. రవాణా ఛార్జీలు రైతు ఖాతాకు జమ చేస్తామని చెబుతున్నారు. అద్దె ట్రాక్టర్లను పెట్టి తరలించినా..అక్కడ సవాలక్ష కొర్రీలతో ధాన్యం దించండంలో జాప్యం చేస్తున్నారు. దీంతో అద్దె భారం ఎక్కువై దళారులకు ఎంతోకొంతకు అమ్మేస్తున్నారు.

### ప్రభుత్వం ఏం చెప్పింది...?

తుపానుతో నష్టపోయిన ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. తడిసిన, రంగుమారిన ధాన్యం కొంటాం.. తేమతో సంబంధం లేకుండా ప్రతి గింజా తీసుకుంటాం. జిల్లాలకు ఇచ్చిన లక్ష్యానికి మించీ కొనడానికి సిద్ధంగా ఉన్నాం. అంటున్నారు.

### క్షేత్రస్థాయిలో ఇలా..

ప్రభుత్వం నిర్దేశించిన 17 శాతం కంటే తేమ ఎక్కువ ఉంటే ధాన్యం సీఎంఆర్‌కు తీసుకోమని మిల్లర్లు పట్టుబట్టారు. దీంతో 18 శాతం తేమ ఉన్నా తీసుకోవాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. ఆపైన ఉంటే.. ఒక శాతానికి కేజీ చొప్పున ధాన్యం రైతుల నుంచి తీసుకునేలా మిల్లర్లకు వెసులుబాటు కల్పించింది. ఈ నిర్ణయం కర్షకులను మరింత నష్టాల్లోకి నెట్టేసింది.

### ఆరబెట్టిన ధాన్యమే కొంటామంటున్నారు..

కొంత సొంతం, మరికొంత కౌలుకు తీసుకుని 14 ఎకరాలలో వరి సాగుచేస్తున్నాననీ. ఒక రైతు తన బాధను వ్యక్తం చేస్తున్నారు. వర్షాలతో చేను మొత్తం పక్కకు పడిపోయి నీట మునిగింది. ఏదోలా పంట కోసి బటయకు తెచ్చి ఆర్‌బీకేలో అమ్మడానికి సిద్ధమయ్యాను. ఆరబెట్టిన ధాన్యమే కొంటారట.. పొలాలన్నీ నీటితో నిండిపోయాయి. ఆరబెట్టుకోడానికి అవకాశమే లేదు. తేమ ధాన్యాన్నే కొనకపోతే.. తడిసి రంగుమారి, మొలకెత్తిన ధాన్యం పరిస్థితి ఏమిటి..? ముంచేసింది. కోతకొచ్చిన వరి నేల వాలింది. రోజుల తరబడి తడిసి మొలకలొస్తోంది. రంగు మారిన ధాన్యం మిల్లులో ఆడిస్తే నూక ఎక్కువగా వచ్చే పరిస్థితీ నెలకొంది. దీంతో18 శాతం తేమ దాటితే..కేజీ చొప్పున నష్టపోవాల్సిందే..

### మిల్లర్లా.. మజాకా!

పంట నష్టపోయి.. పీకల్లోతు కష్టాల్లో ఉన్న రైతు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని ఆశగా ఎదురుచూస్తుంటే.. విపత్తు వచ్చిన ప్రతిసారీ సేకరణ విషయంలో మిల్లర్లు కొర్రీలు వేస్తున్నారు. ఈసారి 18 శాతం కన్నా తక్కువ ఉన్న ధాన్యాన్ని మాత్రమే సీఎంఆర్‌కు తీసుకుంటామని పట్టుబట్టారు. తుపాను, వరదలకు ధాన్యం తడిసిపోయి.. రంగు మారుతోంది.. వీటిని సీఎంఆర్ కింద స్వీకరించేది లేదు.. మేం చాలా నష్టపోతాం..మాకేంటి లాభం’..? అనే వాదన వారి నుంచి వ్యక్తమయ్యింది. దీంతో రైతులు నష్టపోయేలా మిల్లర్లకు అధికారులు వెసులుబాటు కల్పించడం సాధారణమైంది. సీఎంఆర్‌లో భాగస్వాములైన మిల్లర్లు 18 శాతం తేమ దాటిన తర్వాత ప్రతి ఒక శాతానికి.. కేజీ చొప్పున తీసుకోవాలని నిర్ణయించారు,. భారీ వర్షాలకు పంట తడిసిపోవడంతో అనేకచోట్ల ధాన్యంలో తేమ శాతం 23 నుంచి 25 వరకు పెరిగింది. ఇప్పటికిప్పుడు పంట అమ్మాలంటే చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వాపోతున్నారు..

# ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వారే నిజమైన నాయకుడు





(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ స్పష్టం చేశారు. శనివారం ఉదయం 11 గంటలకు నియోజకవర్గంలోని నాగాయలంక గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.80 లక్షలతో నిర్మించనున్న బర్రంకుల – గణపేశ్వరం వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తో కలిసి పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు చల్లపల్లి మండలంలోని నడకుదురు గ్రామంలో ఎంపీ లాడ్స్ రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎంపీ ప్రారంభించారు. అనంతరం ఎంపీ లాడ్స్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించ బోతున్న పురిటిగడ్డ–నడకుదురు కమ్యూనిటీ హాల్ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నాయకుడు ఎప్పుడు నిబద్ధతతో పని చేయాలని ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని పేర్కొన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం, ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం శక్తి వంచన లేకుండా శాయశక్తులా కృషి చేస్తున్నానని అన్నారు. బర్రంకుల, గణపేశ్వరం, దిండి గ్రామలకు అనుసంధానంగా ఉండే వంతెన శిథిలావస్థకు చేరటతో రాకపోకలు నిలచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే సంగతిని ప్రత్యక్షంగా చూసి తీవ్ర సమస్యగా ఉన్న వంతెన సమస్యకు ఏకంగా తన ఎంపీ ఫండ్స్ రూ.80లక్షలు వెచ్చించి నూతన వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీ తెలిపారు. మరో రెండు, మూడు నెలల్లో వంతెన పూర్తై ఈ మూడు గ్రామాల ప్రజల ఇక్కట్లు తీరతాయని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం మూడు గ్రామాలకు అనుసంధానం చేసే వంతెన నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నుంచి ఏకంగా రూ. 80 లక్షలు ఇచ్చి తన మంచి మనసు మరోసారి చాటుకున్నారని ఎంపీ బాలశౌరిని మూడు గ్రామాల ప్రజలు కృతజ్ఞత తెలిపారు. ఎంపీ బాలశౌరికి తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.

### ప్రతి సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం

చల్లపల్లి మండలం పురిటిగడ్డ సమీపంలోని నడకుదురు గ్రామంలో ఎంపీ ఫండ్స్ నుంచి రూ.15 లక్షలు కేటాయించి ఏర్పాటు చేయనున్న కమ్యూనిటీ హాల్ కు ఎంపీ బాలశౌరి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలకి కమ్యూనిటీ హాళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఎంపీ తెలిపారు. ఇవాళ అగ్నికుల క్షేత్రియులు సామాజిక భవన నిర్మణానికి ఎంపీ ఫండ్స్ నుంచి రూ.15 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు, అవసరమైతే మరో 15లక్షలు ఇస్తానని భరోసా ఇచ్చారు.

మత్స్యకారులకు వరాలు– మత్స్యకార యువతకు, మరి ముఖ్యంగా వేటకు వెళ్లే యువతకు వరాలు కురిపించారు. త్వరలో కోటిన్నర చొప్పున రెండు బోట్లను కొనుగోలు చేసి యువతకు అందించనున్నట్లు ఎంపీ ప్రకటించారు. ఈ బోట్ల వల్ల ఖరీదైన చేపలను పట్టి విక్రయించవచ్చని తద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోపడుతుందని అన్నారు. నాగాయలంక పరిధిలోని మత్స్యకారులకు కూడా జెట్టీలు, వలలు, చిన్న చిన్న పడవలు కొనుగోలు చేసి ఇస్తానన్నారు. చేపలు విక్రయించే మహిళలకోసం ఫీష్ ఫ్లాట్ ఫామ్ కట్టిస్తామన్నారు. కేవలం మత్స్యకారుల కోసం రూ.15కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిపదంలో దూసుకుపోతుందన్నారు. మచిలీపట్నంకు పోర్టు రావటం ఎన్నో ఎళ్ల కళ అని కలని నిజం చేసిన వ్యక్తి జగన్ అని ఎంపీ పేర్కొన్నారు.

### తీరప్రాంత రైతులను ఆదుకుంటా

సముద్ర తీర ప్రాంతంలో వరి పంట పండని పరిస్థితులు ఉన్నాయని, భూములు కూడా చౌడుబారుతున్నాయని ఎంపీ బాలశౌరి అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేం దుకు నాబార్డ్ వారి నిధులతో ప్రయోగత్మకంగా ఇక్కడి భూములను సారవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. వీటితోపాటు, నీటి సమస్య, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తా అని ఎంపీ హామీ ఇచ్చారు.



## చందాపురం వంతెన నిర్మాణం చేపట్టాలని నిరసన

**నందిగామ, డిసెంబర్ 16, మేజర్ న్యూస్:** మండలంలోని చందాపురం వంతెన నిర్మాణం చేపట్టాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. చందాపురం నల్ల వాగు పై ఉన్న బ్రిడ్జి డామేజ్ అయి ప్రమాదకరమైన స్థితిలోఉన్నది, 30 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు జరిగే వంతెన కూలిపోయే ప్రమాదం ఉన్నది, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేయాలని, హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వంతెన నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉంది. అభివృద్ధి సంక్షేమం లేదు. ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన వైసిపి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె రవి, ఎక్కిరాల నాగరాజు, నల్లమోతు నరసింహారావు మందడపు నరసింహరావు, నల్లజాల రవి, కనకపుడి కోటేశ్వరరావు, ఏసుపోగు బుజ్జి, మార్కపుడి ఉదయ్ కాంత్, మార్కపుడి వంశీ, మంద నాగభూషణం, తెదేపా, జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే అభివృద్ధి





(మొదటిపేజీ తరువాయి)

నాయక్ అన్నారు. ఎ.కొండూరు మండలం రేపూడి తండాలో శనివారం కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ విస్తృతంగా పర్యటించి స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ తొలుత స్థానిక తండా వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద అటవీ, రెవెన్యూ, విద్య, వైద్య, ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యుఎస్, పోలీస్, వ్యవసాయ శాఖల ద్వారా తండాలో గిరిజన సంక్షేమ అభివృద్ధికి ఖర్చు చేస్తున్న నిధులు, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. కమిషన్ సభ్యులు వాడిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ గతంలో షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు ఒకే కమిషన్ ఉండేదని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది గిరిజనుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకంగా ఎస్.టి. కమిషన్ ను ఏర్పాటు చేశారన్నారు. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు 34 తెగలుగా వివిధ వేషభాషలలో వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారన్నారు. గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వారికి దక్కేలా చూడడం, వారి హక్కులను పరిరక్షిస్తూ వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం, వారికి విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కృషిచేయడం రాష్ట్ర ఎస్.టి. కమిషన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాదని, అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. ఏ కష్ట నష్టం వచ్చిన గిరిజనులకు కమిషన్ అండగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత సంఘటితం, ఐకమత్యంతో ఉండాల్సిన అవసరం ఉన్నాదన్నారు. సమాజంలో గిరిజనులు అభివృద్ధి పథంలో నడవాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను నిర్ణీత గడువులో అమలు చేస్తుందన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పించి పేదలకు విద్యను, వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. గిరిజన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం లో చదువుకోవాలని సమాజంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని, వ్యసనాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేసారు. సమాజంలో పురుషుడు, స్త్రీ సమానమేనని ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయొద్దన్నారు. ప్రభుత్వ పథకాలు అవసరాలకోసమో కొంత ఉపశమనం కోసమోగాని వాటి ద్వారా జీవితాలు మారవనే విషయాలను గుర్తుంచుకొని శాశ్వత పరిష్కారంగ సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి పొంది సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని కమిషన్ సభ్యులు వాడితే శంకర్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి యం. రుక్మాంగదయ్య, గిరిజన సంఘ రాష్ట్ర కార్యదర్శి బాణావతి గోపిరాజు, గ్రామ సర్పంచ్ భుఖ్య చంటి, ఎంపిడివో రవికాంత్, తహసిల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ సిహెచ్. సాయి వెంకటలక్ష్మి పంచాయతీరాజ్ ఏఈ సిహెచ్ సాంబశివరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. స్వామి,అంగన్వాడి సూపర్వైజర్ శివకుమారి, సచివాలయ సిబ్బంది, స్థానిక గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామంలోని మౌలిక సదుపాయాలపై ఆరా తీసిన వడిత్యా శంకర్ నాయక్**

తిరువూరు డివిజన్ ఏ కొండూరు మండలం రేపూడి తండాలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ శనివారం తండా లో విస్తృతంగా పర్యటించి మౌలిక సదుపాయాలపై ఆరాదీసారు. మహిళలతో ముత్యాలమ్మ గుడి వద్ద ముఖాముఖీ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు, విద్యుత్ పోల్స్, స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కమిషన్ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ వంద సంవత్సరాలు చరిత్ర గల ఈ గ్రామంలో 1500 నుండి 2000 వరకు జనాభా ఉన్నందున రేపూడి తండాకు సచివాలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 15 రోజుల్లో స్మశాన వాటికకు స్థల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.కోటి 70లక్షల నిధులు మంజూరు ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## మునుపెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్ రెడ్ డాట్ సేల్




**గుంటూరు మేజర్ న్యూస్ :** మునుపెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్ రెడ్ డాట్ సేల్ తిరిగి వచ్చింది. వివిధ రకాల ఎత్నిక్ వేర్ లుక్‌లను 50 శాతం తగ్గింపుతో అందిస్తోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ రెడ్ డాట్ సేల్ నుండి, చీరలు, సల్వార్ సూట్లు, కుర్తాలు, కుర్తా సెట్లు, డ్రెస్ మెటీరియల్‌లు, ట్యూనిక్స్, కఫ్తాన్‌లతో సహా అన్ని సోచ్ లుక్‌లను ఎంపిక చేసుకోవడానికి సిద్ధంగా ఉండండి. ఈ ప్రత్యేక విక్రయం కేవలం షాపింగ్ అనుభవం మాత్రమే కాకుండా విస్తృత శ్రేణిలో 50 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. రెడ్ డాట్ సేల్ రూ. 749 నుండి ఎంపికల శ్రేణిని అందజేస్తుంది.

## 500 రూపాయల అపరాధ రుసుముతో ప్రవేశం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డా॥ బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం 2023–24 విద్యా సంవత్సరానికి డిగ్రి బికాం, బి.ఎస్.సి లలో ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు ప్రవేశం పొందేందుకు 500 రూపాయల అపరాధ రుసుముతో అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈ నెల 31 వ తేది వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ డి ఉమారాణి శనివారం తెలిపారు. తమ ప్రథమ సంవత్సరం రసీదు కానీ ఐడి కార్డు కానీ తీసుకుని ఏపి ఆన్‌లైన్ సెంటర్లలో ఫీజు చెల్లించి అప్లికేషన్ రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. అనివార్య కారణాల వల్ల ప్రవేశ ఫీజు కట్టలేని వారికి ఇది ఒక సువర్ణ అవకాశాన్ని విశ్వ విద్యాలయం కల్పించిందని అధ్యాయన కేంద్ర సమన్వయ కర్త ఆర్ అంకారావు తెలిపారు. పరీక్ష ఫీజు కూడా త్వరలో నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గమనించాలని తెలుగు, ఇంగ్లీషు మీడియంతో పాటు ఉర్దూ మీడియం కూడా అందుబాటులో ఉందన్నారు. మరిన్ని వివరాలకు జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ 9440176821, ఆఫీస్ అసిస్టెంట్ బచ్చు ఆది నారాయణరావు 9000436771 ను సంప్రదించాలన్నారు.

## చదువుతోనే అభివృద్ధి సాధ్యం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని పులిగడ్డ గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు ఎస్.టి.పి కుమార్ చెప్పారు. శుక్రవారం గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించి విద్యా సంవత్సరంలో ఏ విధంగా ముందుకు వెళ్ళాలి తదితర అంశాలను చర్చించారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ దిశగా అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యతోనే ఏదైనా సాధించవచ్చని ప్రధానాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 322వ నేత్రదాన సేకరణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక చెమ్మగిరిపేట వాస్తవ్యురాలు అయిత నాగ లక్ష్మి (52) ఆకస్మాత్తుగా కొద్ది పాటి అస్వస్థతకు గురై ప్రభుత్వజనరల్ హాస్పిటల్ లో మృతి చెందారు. మృతురాలి భర్త లక్ష్మి నారాయణ తన భార్య మరణ వార్తను వైస్ మెన్ ఇంటర్ నేషనల్ రీజినల్ డైరెక్టర్ డా ఉడత్తు శ్రీనివాస రావు కి తెలిపి నేత్రములు స్వీకరించవలసిందిగా కోరారు. డా ఉడత్తు నేత్రములు సేకరించి హైదరాబాద్ లోని వాసన్ ఐ కేర్ అండ్ ఐ బ్యాంక్ కి తరలించారు. నేత్రసేకరణలో శాంత కుమారి సహాయమందించారు. కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి అభినందించారు. డా ఉడత్తు మాట్లాడుతూ ఇది 322వ నేత్రదానమని కార్నియాలు అమర్చుట ద్వారా 644 అంధులకు చూపు ప్రసాదించడం జరిగిందన్నారు. వార్డ్ ప్రముఖులు గుప్త మాట్లాడుతూ అన్ని దానలలోకి మిన్న అని చెప్పారు. నేత్రదానం చేయగోరువారు సెల్ 9299130236 సంప్రదించాలని తెలియచేసారు.

## గాయకులు జీవన్ బాబు హఠన్మరణం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ దైవజనులు ప్రసిద్ధ క్రైస్తవ పాటల గాయకులు జీవన్ బాబు శనివారం హఠన్మరణం పొందినారు. పార్థివ దేహాన్ని వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) కార్పొరేటర్ యండ్రపాటి నాగేశ్వరావు, స్పెషల్ పీపీ కొక్కిలిగడ్డ శరత్ కుమార్, ఉపాధ్యాయ నాయకులు గంద్రపు శీనయ్య మాస్టారు, అరిగెల సురేషకుమార్, రెవ..సద్గుణ రావు, సందర్శించి నివాళులర్పించారు.

## గన్నవరం గ్రేడ్ -వన్ గ్రంథాలయానికి రెండు కంప్యూటర్లు అందజేత



**గన్నవరం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** దాతల సహకారంతోనే గ్రంథాలయాల అభివృద్ధి సాధ్యమని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు అన్నారు. స్థానిక గ్రేడ్–1 గ్రంథాలయానికి పట్టణానికి చెందిన జాస్తి వెంకట కృష్ణారావు రూ.45,000 విలువచేసే రెండు కంప్యూటర్లను రోటరీ క్లబ్ గన్నవరం వారి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నర్రా సీతా రామారావు మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన సాంకేతిక పరికరాలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నిరుద్యోగ యువతకు కంప్యూటర్లు దోహదపడతాయని చెప్పారు. కంప్యూటర్లు అందజేసిన దాతలను కృతజ్ఞతలు తెలియజేశారు. రోటేరీయన్లు పీఎస్ఆర్ బ్రహ్మ,ఎం రాధాకృష్ణ, వి సత్యనారాయణ, గ్రంథాల ఇంచార్జ్ డి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందిస్తాం



**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని ప్రక్రియలు పూర్తి చేసి 2024 జనవరి ఐదవ తేదీన ఆరోగ్యకరమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు తో కలసి ఎస్ఎస్ఆర్ 2024 పై ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఎన్నికల బృందం డిసెంబరు 22, 23 తేదీలలో జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలు, ఎస్ఎస్ఆర్ 2024 ప్రక్రియ సంబంధించిన వివరాలపై జిల్లా కలెక్టరు ఎం వేణుగోపాల్ రెడ్డి నియోజకవర్గాల వారీగా ఈఆర్వోలతో, ఏఈఆర్వోల తో సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 80 సంవత్సరాలు వయస్సు దాటిన వారు, విభిన్నప్రతిభావంత ఓటర్లు కోరితే ఇంటి వద్దనే వారితో బ్యాలెట్ పేపరుతో ఓటు వేయించాల్సి ఉండటంతో, సంబంధిత ఓటర్ల వివరాలను మరోసారి పూర్తి స్థాయిలో వెరిఫికేషన్ చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో జెండర్ రేషియో, ఈపీ రేషియో నిర్దేశిత స్థాయిలో ఉండేలా పరిశీలించాలన్నారు. జిల్లాలో ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలు తెలిపిన అభ్యంతరాలపై తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికలు అందించాలన్నారు. హౌస్ టూ హౌస్ వెరిఫికేషన్ సమయంలో అందించిన క్లెయిమ్ లు, డ్రాఫ్ట్ వెరిఫికేషన్ నాటికి పరిష్కరించిన క్లెయిమ్ ల పూర్తి వివరాలు సక్రమంగా అందించాలన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ అనంతరం అందించిన అన్ని రకాల క్లెయిమ్ లు సక్రమంగా పరిష్కరించి ఓటర్ల తుది జాబితాలో అప్డేట్ అయ్యేలా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు క్షేత్రస్థాయిలోని బూత్ లెవల్ అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవిందరరావు, లక్ష్మీ కుమారి, ఆర్డీవో కె శ్రీకర్, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ లక్ష్మీ శివజ్యోతి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఏఈఆర్వోలైన తహశీల్దార్లు గోపికృష్ణ, ప్రసాదరావు, సిద్ధార్థ, నాగిరెడ్డి, రాం ప్రసాద్, రవిబాబు, పద్మనాభుడు, శర్మ, మల్లేశ్వరి, కల్యాణి, నగేష్, ఇస్మాయిల్, నాసరయ్య, నాంచరయ్య, ఫణీంద్రబాబు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసు, సీటిప్లానర్ ప్రదీప్, డిప్యూటీ కలెక్టర్ స్వాతి, కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరిషా పాల్గొన్నారు.




## 23 వ వారం కొనసాగిన అన్నదానం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో 23వ వారం అన్నదానం కొనసాగింది. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్రబృందం ఆధ్వర్యంలో వంతెన సెంటర్‌లో గల కోనసీమ కొబ్బరి అన్నం ప్రాంతంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 23 వ వారం పూర్తి అయ్యింది. అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆర్ధిక సహకారంతో ఈ రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 200 మంది నిరుపేదలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాణు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గాజుల శంకరరావు, అప్పికట్ల తారకరామ్, తోట ఆంజనేయులతో పాటు పలువురు జనసైనికులు వారి సేవలందించారు.

## ఎట్టకేలకు నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 5 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన చేపట్టడంతో మూతపడ్డాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల ద్వారా అంగన్‌వాడీలను నడిపించేందుకు చొరవ తీసుకోవడంతో పలు ప్రాంతాల్లో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టి వినియోగంలోనికి తీసుకువచ్చారు. వాలంటీర్లు, అంగన్‌వాడీ చిన్నారుల ఆలన పాలన చూసుకుంటూ ఉండగా, వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో వీరికి మధ్యాహ్నం పౌష్టికాహారాన్ని అందచేస్తున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు మాత్రం అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించి త్వరగా విధులలో హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## భవిష్యత్ - గ్యారంటీ కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మూడు నెలలు ఓపిక పడితే దూర్మాగ పాలన ముగిస్తుందని కృ ష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనా రాయణ అన్నారు. మచి లీపట్నం మండలం కానూరు గ్రామంలో జరిగిన "భవిష్యత్-గ్యారంటీ" కార్యక్రమంలో పాల్గొన్న గోపు సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు వేసే ఓటు అనే తుఫాన్‌తో జగన్ రెడ్డి బంగాళా ఖాతంలో కలిసిపోతారన్నారు. గత చంద్ర బాబు ప్రభుత్వం కాపులకు 50% సబ్సిడీపైన రుణాలు, ఉపముఖ్యమంత్రి, హోమ్ మంత్రి, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు లాంటి పదవులు ఇచ్చి గౌరవిం చరన్నారు. మహాశక్తి పథకం కింద మహిళల్లో అన్ని వర్గాల వారికి లబ్ది చేకూరుతుందని, యువగళం ద్వారా అన్ని వర్గాల యువతకి, అన్నదాత ద్వారా రైతలకు ఇలా అన్ని వర్గాల వారికి లబ్ది చేకూరేలా పథకాలు ఏర్పాటు చేసిన చంద్రబాబు కి మనం ఓటు ద్వారా కృతజ్ఞత తెలుపుదామన్నారు. ఈ కార్యక్రమంలో దివి మహేష్, గమిడి శ్రీనివాసరావు, అల్లం వాకలరావు, తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల ఏఎంసీలో పత్తి కొనుగోలు నిలిపివేత



**కంచికచర్ల డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** స్థానిక మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు శనివారం నుంచి నిలిపివేస్తున్నట్లు కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు పత్తి మిల్లుల వద్ద నిల్వలు అధికంగా ఉండటంతో పత్తి కొనుగోలు నిలిపివేయాల్సి వచ్చింది అన్నారు ఈనెల 25 వరకు కొనుగోలు జరగమని తెలియజేశారు తిరిగి కొనుగోలు జరిపే తేదీని త్వరలో తెలుపుతామన్నారు కంచికచర్ల వీర్లుపాడు మండలాల పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరారు.

# అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన కొల్లు రవీంద్ర, కొనకళ్ళ బుల్లయ్య



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం ధర్నాచౌక్ దగ్గర అంగన్వాడీల సమ్మెకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య మద్దతు తెలిపారు. ముందుగా ఎమ్మెల్సీ బాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి అని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తాం అన్నారు. ఐదురోజులుగా అంగన్ వాడీలు ఆందోళన చేస్తున్నా జగన్ జగన్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంగన్వాడీలు కుటుంబాన్ని, పిల్లల్ని వదిలేసి నడిరోడ్డు పాలయ్యారు. అయినా ప్రభుత్వానికి ఇవేమీ పట్టడం లేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే రూ.1000లు పెంచి అంగన్వాడీలకు వేతనం ఇస్తామన్నారు. తెలంగాణలో అంగన్వాడీల వేతనం రూ.18 వేలు చేస్తూ జీవో జారీ చేసింది. అధికారం చేపట్టిన గత నాలుగున్నర ఏళ్లలో అంగన్వాడీల కోర్కెలను విస్మరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా తుంగలో తొక్కారు. ఇది మాట తప్పి, మడమ తిప్పడం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోతే తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి న్యాయమైన కోరికలను పరిష్కరిస్తామని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అంగన్వాడీలకు భరోసా ఇచ్చా రు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. కనీసవేతనం 26000 పెంచాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడడం దారుణమన్నారు. అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనకు టీడీపీ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి, జిల్లా అధ్యక్షురాలు రమ, నియోజకవర్గ అధ్యక్షురాలు రెజీనా, మచిలీపట్నం మండల పార్టీ అధ్యక్షులు కుంచే దుర్గాప్రసాద్ నాని, పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పివి ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సులోచన, తెలుగు మహిళా అధ్యక్షురాలు నీరజ, జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి పాలపర్తి పద్మజ, మచిలీపట్నం మండల అంగనవాడి యూనియన్ అధ్యక్షురాలు మోదుగుమూడి దుర్గ, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ విజయలక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మద్దాల లక్ష్మీ నాంచారమ్మ, మావుల్లమ్మ, తెలుగు మహిళ కార్యదర్శి ముంతాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష సిబ్బంది పెన్ డౌన్



పెడన, మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వెంటనే ఎం. టి.ఎస్ అమలు చేసి వేతనాలు పెంచి రావలసిన బకాయిలను చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట తమ రాష్ట్ర సమగ్ర శిక్షా జేఏసీ పిలుపుమేరకు ప్లే కార్డులో చేతబట్టి పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ మేరకు ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రకటనలో మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తక్షణమే ఎంటిఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 4 వ తేదీన జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు, డిసెంబర్ 11 న విజయవాడలో వేలాదిమంది ఉద్యోగులతో రాష్ట్ర ధర్నాను నిరసన కార్యక్రమం నిర్వహించామన్నారు. అయినప్పటికీ సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన పై ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో పాల్గొన్న వేలాది మంది ఉద్యోగుల ఆలోచన మేరకు నేటి నుండి పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 20వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించారని ఎస్ఎస్ఏ ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం. డి. రఫీవుల్లా(యం ఐ యస్ ), అబ్దుల్ రహీం ( డేటా ఎంట్రీ ఆపరేటర్), సి ఆర్ పి లు యం డి హమీదుల్లా, బి.వి.వి నాగేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు, చుక్కా.రజిని, ఆర్. రమాదేవి, పామర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### గుడివాడలో టీడీపీ జెండా రెపరెపలాడేలా

## ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర**

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడలో తెలుగుదేశం పార్టీ జెండా రెఫరెఫలాడేలా ప్రతీ కార్యకర్త, నాయకుడు ఐక్యమత్యంతో భాధ్యత తీసుకుని పనిచేయాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. పట్టణంలోని అలంకృత ఫంక్షన్ హాల్లో నియోజక వర్గస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు, మాజీ మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వర రావు, కొల్లు రవీంద్రలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు నవరత్నాల పేరిట రాష్ట్రాన్ని దోచుకు తిన్నట్టు చెప్పారు. బూతుల ఎమ్మెల్యే కొడాలి నాని ఇసుక, మట్టి దోపిడీతో వేలకోట్లు అక్రమార్జనకు పాల్పడినట్టు ఆరోపించారు. పేకాట, గంజాయి వంటివి యువతకు అలవాటుచేసి గుడివాడను భ్రష్టు పట్టించినట్టు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు వెనిగండ్ల రాము నేతృత్వంలో గుడివాడలో టీడీపీ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కొనకళ్ళ బిల్లియ్య, నియోజకవర్గ ఇంచార్జి వెనిగండ్ల రాము, గోకవరపు సునీల్, చల్లగుల్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సాయన పుష్పవతి, గుడివాడ, నందివాడ, గుడివాడ రూరల్, గుడ్లవల్లేరు మండలాల పార్టీ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, సన్యాసిరావు, వాసే మురళి, బాలయ్య చౌదరి, అయా మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# సామాన్యుడి జీవితానికి భరోసా కల్పించిన ప్రభుత్వం



**నందిగామ, డిసెంబర్ 16, మేజర్ న్యూస్:** పట్టణంలోని 15 వ వార్డులో "గడపగడపకు –మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శనివారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదు అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామం, పట్టణంలో ఇల్లు లేని పేదవారిని గుర్తించి ఆ గ్రామంలోని ఉచితంగా ఇంటి స్థలం అందజేసి.. ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా వైయస్ జగన్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుస్తూ.. వారి జీవితానికి ఆర్థిక భరోసా కల్పించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని చెప్పారు. జగనన్న పాలనలోనే సామాన్యులు భరోసాగా జీవిస్తున్నా రని.. పేదలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యాన్ని జగనన్న కల్పించారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది జరిగేలా జగనన్న సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని.. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ప్రజలంతా అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఏఈ, వైస్ చైర్మన్ లు, సొసైటీ ఛైర్మన్, వార్డు కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జల జీవన్ మిషన్ క్రింద త్వరలో ఇంటింటికి కుళాయిలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శనివారం బంటుమిల్లి మండలం నాగేశ్వరరావుపేట సచివాలయ పరిధిలో నాగేశ్వరరావుపేట, జానకిరాంపురం, లక్ష్మీనారాయణ పురం, కుంటలలో పర్యటించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల క్రింద పొందిన లబ్ధి వివరించి, ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు ఎంతో మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు తెలపాలని మంత్రి కోరారు. నాగేశ్వరరావుపేట గ్రామ సచివాలయ పరిధిలో 440 మందికి ప్రతి నెల ఒకటో తేదీన రు.4.34 కోట్ల రూపాయల పింఛన్ల మొత్తం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో

## నాగేశ్వరరావుపేట గ్రామ సచివాలయ పరిధిలో గడపగడపలో మంత్రి జోగి రమేష్

240 మందికి జగనన్న అమ్మఒడి క్రింద 1.10 కోట్లు, 199 మంది లబ్ధిదారులకు వైయస్సార్ చేయూత పథకంలో 87.56 లక్షలు, 513మంది సభ్యులకు వైయస్సార్ ఆసరా క్రింద రు.1.72 కోట్లు, రైతు భరోసా క్రింద 294 మంది రైతులకు 1.40 కోట్లు, 171 మంది రైతులకు 12.00 లక్షల సున్నా వడ్డీ రుణాలు, 153 మందికి జగనన్న విద్యా దీవెన, 116 మందికి జగనన్న వసతి దీవెన, 63 మందికి కాపు నేస్తం తదితర పథకాల కింద నాలుగున్నర ఏళ్ళలో ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) కింద లబ్ధి చేకూర్చినట్లు మంత్రి తెలిపారు. గత నాలుగున్నర ఏళ్లుగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి వివరిస్తూ నాడు -నేడు క్రింద పాఠశాలలు, ఆసుపత్రి అభివృద్ధికి 21 లక్షలు, గ్రామ సచివాలయ కార్యాలయాలు నిర్మాణానికి 79 లక్షలు, రోడ్ల కోసం 38 లక్షలు వ్యయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంఛార్జి యెనుమల కొండ, మండల ఎంపీపీ వెలివెల చినబాబు, వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారి బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, వైసీపీ నేత గుద్దటి వెంకట్, ఎంపీటీసీ తిరుపతమ్మ, ఎంపీడీవో స్వర్ణభారతి, తాసిల్దార్ సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, హౌసింగ్, విద్యుత్ శాఖ తదితర మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే నందిగామలో బస్సు యాత్ర,బహిరంగ సభ

**రూట్ మ్యాప్, పార్కింగ్ ఏర్పాట్ల పరిశీలన**

**25 వేల మందితో బహిరంగ సభ**

**నందిగామ చరిత్రలో నిలిచిపోయేలా బస్సు యాత్ర, బహిరంగ సభ నిర్వహిస్తున్నాం : ఎమ్మెల్సీ అరుణ్ కుమార్**



**నందిగామ, డిసెంబర్ 16, మేజర్ న్యూస్:** పట్టణం లోని గాంధీ సెంటర్ లో సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పోలీస్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ మాట్లాడుతూ దాదాపు 25 వేల మందితో నందిగామ గాంధీ సెంటర్లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నాం. బస్సు యాత్రకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం అన్నారు. నాలుగు మండలాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాలను ఎంపిక చేశాం. చందర్లపాడు మండలం నుండి వచ్చే వాహరాలకు శ్రీకరం కళ్యాణ మండపం పక్కన, కెవిఆర్



కళాశాలలో పార్కింగ్- కంచికచర్ల మండలం నుంచి వచ్చే వాహనాలకు డాన్ బోస్కో బాయ్స్ హై స్కూల్ లో పార్కింగ్ - అడవిరావులపాడు, లింగాలపాడు వైపు నుండి డివిఆర్ కాలనీ నుండి వచ్చే వాహనాలకు రామన్నపేట రోడ్డు ఆర్చి వద్ద - పల్లగిరి, రాఘవాపురం వైపు నుండి వచ్చే వాహనాలకు డాన్ బోస్కో బాయ్స్ హై స్కూల్ పార్కింగ్ స్థలాలుగా ఎంపిక చేశారు. భారీ ర్యాలీ కి ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నాం. బహిరంగ సభకు వస్తున్న అతిథులకు, ర్యాలీకి ఎక్కడ అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు రూట్ మ్యాప్ రూపొందించుకున్నారు. ప్రతి గ్రామం నుండి ప్రతి వార్డు నుండి.. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జగనన్న ఆదేశాలతో చేపట్టబోతున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జనార్ధన్ నాయుడు, అర్బన్, రూరల్ సీఐలు హనీష్, నాగేంద్రబాబు, ఎస్సైలు దుర్గా మహేశ్వరరావు, పండు దొర, వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 17 వ తేది ఆదివారం నుండి ధనుర్మాసం ప్రారంభం అవుతున్నట్లు విష్ణాలయం అర్చకులు శనివారం తెలిపారు. ఈ మాసం మహా విష్ణువుకి అత్యంత ప్రీతికరమైన మాసమని ధనుర్మాసమంతా విష్ణుపారాయణాలతో దేవాలయాలు మారుమ్రోగుతాయని మార్గశిర మాసంలోనే ధనుర్మాసం జరుగుతుందన్నారు. మాసాల్లో మార్గశిరాన్ని నేనే అని విష్ణుమూర్తి స్వయంగా చెప్పుకున్నారంటే ఈ మాసానికి ఉన్న విశిష్టత అర్థం అవుతుందని, మార్గశిరం విశిష్టత మార్గశిరం అంటే మార్గాలలో శ్రేష్టమైనది అని అర్థం. మార్గంలో సాధనం అనగా ఉపాయాల్లో గొప్పది. మార్గం అనగా కర్మయోగం, భక్తి యోగం, జ్ఞాన యోగం, కార్తీకేయుడు, ఖాలభౌరవుడు, దత్తత్రేయుడితో పాటు భగవత్ గీత అవతరించింది కూడా ఈ మాసమే కావడం విశేషం. మార్గశిర మాసం శ్రీ కృష్ణ తత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ మాసంలో లక్ష్మీదేవిని నారాయుడిని తులసితో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని, శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. ధనుర్మాస విశిష్టత మార్గశిర మాసంలో ధనురాశిలోకి సూర్యుడు ప్రవేశించి మకరరాశిలో జరిగే కాలాన్ని ధనుర్మాసం అంటారు. విష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాస ఉత్సవాన్ని వైష్ణవులు ఎంతో పవిత్ర మాసంగా భావిస్తున్నారు. డిసెంబర్ 17 వ తేది నుండి జనవరి 14 వ తేది గోదాదేవి కళ్యాణంతో ముగుస్తుందన్నారు. ధనుర్మాసం మొత్తం ఆధ్యాత్మికతతో ముడిపడి ఉంటుందని, తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగం అని, నెల పాటు వైష్ణవ ఆలయాల్లో విశిష్ట పూజలు నిర్వహించి తిరుప్పావై పఠనం, గోదాకళ్యాణం, అండాలమ్మ పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ 30 రోజులు తిరుమలలో వెంకటేశ్వర స్వామి వారికి సుప్రభాతం బదులుగా తిరుప్పావై పటిస్తారంటే ఈ మాసానికి ఎంత పవిత్ర ఉందో తెలుసుకోవచ్చన్నారు. జరిగే ఆగమ శాస్త్ర



కైంకరయాలలో ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు కలిసిన అంశాల్లో ధనుర్మాసం ఒకటని, ఈ మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతో పాటు దరిద్రం దూరమవుతుందని భక్తుల నమ్మకం. గోధా దేవి ఆవిర్భావం రోజుకి ఒక పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలు పాడి గోధా దేవి ఆ రంగనాధునిలో ఐక్యమైపోయింది. ఉత్తర ద్వార దర్శన భాగ్యం పరమపవిత్రమైన ధనుర్మాసంలో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి. ఈ రోజునే అన్ని వైష్ణావాలాయాల్లో ఉత్తర ధ్వార దర్శనం ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురానాలు చెబుతున్నాయి. ఈ మాసంలో నెల రోజుల పాటు బ్రహ్మ ముహుర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తధ్యం అని, శాస్త్ర ప్రవచనం తెలుపుతుందన్నారు.

## దేవినేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇస్త్రీ పెట్టె వితరణ



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** విజయవాడ తూర్పులో దేవినేని చారిటబుల్ ట్రస్ట్ పేద ప్రజలకు అండగా నిలబడుతూ వారి స్వయం ఉపాధికి సంబంధించి ఆర్థిక సాయం అందించడం, వారి చిరు వ్యాపారాలు చేసుకొనుటకు తోపుడు బండ్లను, టిఫిన్ బళ్లను, ఇస్త్రీ బండ్లను, ఇస్త్రీ పెట్టెలను అందిస్తూ పేదవారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడు గా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగానే శనివారం నాడు యంగ్ డైనమిక్ లీడర్, ప్రజానాయకుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ చేతుల మీదుగా రామలింగేశ్వర నగర్, 15వ డివిజన్ కి చెందిన పొందూరి నరసింహారావు ఉపాధి నిమిత్తం ఇస్త్రీ పెట్టిన అందజేశారు. ఇస్త్రీ పెట్టిన అందుకున్న నరసింహారావు వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ స్థాయి కత్తి సాము పోటీలకు నాగ ప్రియుష



**గన్నవరం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి కత్తి సాము పోటీలలో కదం తొక్కి రజత పతకం కైవసం చేసుకున్న 5వ సారి జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొనడానికి గుజరాత్ బయలు దేరిన గన్నవరం కు చెందిన ధనాల నాగ ప్రియుష ను గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ప్రియుష ను శనివారం గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్ లో ఉత్తమ క్రీడాకారిణిగా రాణించి మన ప్రాంతానికి పేరు తేవాలని వంశీ కోరారు. ప్రతిభ కనబరిచిన ప్రియుషని ఆమెకు ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన తండ్రి, శిక్షకుడు నాగరాజును ఎమ్మెల్యే వంశీతో పాటు గన్నవరం యం.పి. పి. అనగాని రవి అభినందించారు.

## కన్నులపండుగగా గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలు




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సిఎస్ఐ చర్చి ఆవరణంలో శుక్రవారం రాత్రి గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదరులు ఆనంద ఉత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి ఆయన చూపిన ప్రేమ, దయా క్షమా గుణం, కరుణ, శాంతి, సమాధానం, తదితరవి స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు జీవించాలని పాస్టర్ రాజు బోధించారు. ప్రపంచ మానవాళికి బైబిల్ శాంతిని బోధిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కేక్ కటింగ్ ను గురువులు, ప్రజాప్రతినిధులు సంఘస్తులు కలసి నిర్వహించారు. చిన్నారులు నిర్వహించిన క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆలోచింపజేశాయి. సీఎస్ఐ యూత్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి. లక్ష్మీ తిరుపతమ్మ, జడ్పిటిసి సభ్యులు మందా జక్రధర్ రావు, గ్రామ సర్పంచ్ మండల అరుణ, ఏఎంసి డైరెక్టర్ బేతపూడి నిర్మల, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎన్టీఆర్ జిల్లా సభ్యులు బట్టపర్తి రాజు, కౌన్సిల్ మెంబర్ బేతపూడి ఏసు ఎం కోటేశ్వరావు, మాజీ ఎంసి డైరెక్టర్ బట్టపర్తి శేఖర్ బాబు, సంఘ కాపరి మంద కాంతయ్య జి. ప్రభుదాసు, స్త్రీల మైత్రి, యూత్ కమిటీ, సంఘ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## కర్రి బాబురెడ్డి ఘననివాళులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పట్టణానికి చెందిన ప్రముఖులు కర్రి బాబురెడ్డి సంస్మరణ సభ మైలవరంలోని సీఎంఆర్ కల్యాణ మండపంలో శనివారం జరిగింది. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.